# సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం

- ఐటీ కంపెనీలతో యువతకు ఉద్యోగాలు
- అవినీతికి నిలయం కాంగ్రెస్...
- దేశ సంపదను అమ్ముకుంటున్న బీజేపీ
- ఎమ్మెల్యే శంకర్‌నాయక్



ఇనుగుర్తి : తారాసింగ్ తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

కేసముద్రం, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కపథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని కేస ముద్రం విలేజ్ నుంచి సప్పిడి గుట్టతండా వరకు, కాలనీ తండా నుంచి భూర్యారాంతండా వరకు రోడ్ల నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. గృహ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల పట్టాలను లబ్ధిదారు లకు అందించారు. మహిళలు బతుకమ్మతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు స్పోర్ట్స్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లా డారు. మంత్రి కేటీఆర్ చొరవతో రాష్ట్రంలో ఐటీ కంపెనీలు నెలకొల్పబడి యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయ న్నారు. కాంగ్రెస్ అవినీతికి నిలయంగా నిలుస్తుందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను జీపీగా గుర్తించి, నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను నెలకొల్పడంలో కేంద్రం విఫలం చెందిందన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కేస ముద్రం విలేజ్‌లో నీటి తొట్టిలో పడి మృతి చెందిన శివకు మార్ తల్లిదండ్రులను ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమో హన్, జడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేశ్, పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ఆత్మ చైర్మన్ నెహ్రూరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలి
#### రూ.8కోట్లతో రోడ్లకు శంకుస్థాపన

ఇనుగుర్తి : అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఇనుగుర్తి నుంచి రెడ్డి గూడెం వరకు, అయ్యగారిపల్లి గ్రామ పంచాయతీలోని కట్టుకాల్వతండా నుంచి బొల్లికొండ వరకు, కోమటిపల్లి నుంచి ఐలయ్య తండా వరకు, తారా సింగ్ తండాలోని ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి రామాలాల్ తండా మీదుగా మాలోత్ రెడ్యాతండా వరకు రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని దేశంలో అభివృద్ధిలో నంబర్ వన్ చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ చంద్రమోహన్, ఏఎంసీ చైర్మన్ నీలం సుహాసినీ దుర్గేశ్, బీఆ ర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ డీ వెంకన్న, ఎంపీడీవో జీ రవీందర్‌రావు, ఎంపీవో ప్రసాద్‌రావు, తహసీల్దార్ సూర్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే తారాసింగ్ తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ఆయన ప్రారం భించారు. సర్పంచ్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్య క్షుడు పరమేశ్, కార్యదర్శి కృష్ణమూర్తి తదితరులున్నారు.



బీఆర్ఎస్ చేరిన వారితో పార్టీ నాయకులు

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కొత్తగూడ, అక్టోబర్ 5: మండలంలోని ఎదుళ్లపల్లి, వేలుబెల్లి, పోగుళ్లపల్లి, ఎంచగూడెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారి మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి నెహ్రూనాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమలమ్మ, ఎంపీటీసీలు సదానందం, సంతోషరాణి, సర్పంచ్‌లు నారాయణ, ఈసం కాంతమ్మ, అజ్మీర రవి, అజ్మీర రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి
### ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య

తొర్రూరు, అక్టోబర్ 5 : కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి లభిస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివా సలు అన్నారు. శ్రీ నిధి, మెప్మా ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల, కంఠాయపాలెం, నాంచారిమడూరు, అమ్మాపురం, తొర్రూరు, మాటేడు రైతు వేదికలలో 4వ విడత కుట్టు శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారం భమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో రూ.5.17 కోట్లు వెచ్చించి పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండ లాల్లో కుట్టు శిక్షణను అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కొమురయ్య, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అంకూస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ట్రైనర్లు రేష్మ, సృజన తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బడి పిల్లలకు అల్పాహారం

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 5 : విద్యార్థులు ఆరోగ్యంగా ఉండా లనే లక్ష్యంతోనే సీఎం బ్రేక్ ఫాస్ట్‌ను అమలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న విద్యార్థుల కోసం సీఎం కేసీఆర్ తీసుకు వచ్చిన అల్పాహారాన్ని నేడు జిల్లాలోని పలు పాఠశాలల్లోఎమ్మెల్యేలు ప్రారం భించనున్నారు. కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లి, డోర్నకల్ మండలంలో మన్నెగూడెం, గార్ల మండలంలో సీతంపేట పాఠశాలల్లో ప్రారంభించనున్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

డోర్నకల్, అక్టోబర్ 5 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన ఉయ్యాలవాడ గ్రామ శివారులో గురువారం చోటు చేసుకున్నది. వెన్నారం నుంచి వస్తున్న ఆటో డోర్నకల్ నుంచి వెళ్తున్న బైక్ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. దీంతో బైక్‌పై వెళ్తున్న లింగయ్యకు ఎడమ కాలు విరిగింది. కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఖమ్మం ఏరియా ఆసుపత్రికి తర లించారు. కాగా పుల్లూరు గ్రామానికి చెందిన డీ సురేశ్ గార్ల నుంచి బైక్‌పై డోర్నకల్ వస్తుండగా అంబేద్కర్ నగర్ మలుపు వద్ద బైక్ అదుపు తప్పి గోడను ఢీకొట్టాడు. దీంతో సురేశ్ తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## జిల్లాస్థాయి పోటీలకు
## మేచరాజుపల్లి జడ్పీ విద్యార్థుల ఎంపిక

నెల్లికుదురు, అక్టోబర్ 5 : మండలంలోని మేచరాజుపల్లి జడ్పీ పాఠశా లకు నలుగురు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం మంగతాయి తెలిపారు. ఆ విద్యార్థులను గురువారం హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి ఖో-ఖో పోటీల్లో పాఠశాలకు చెందిన ఆసిఫ్, కవిత, కబడ్డీ పోటీల్లో సాయి, శ్రావ ణి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శాగంటి స్వామి, శశికుమార్, చాంద్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సంపత్, రమేశ్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

## క్రీడలపై ఆసక్తి చూపాలి

బయ్యారం, అక్టోబర్ 5 : యువత క్రీడలపై ఆసక్తి చూపాలని సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన యువకులకు కేసీఆర్ క్రీడా కిట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. యువకులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సెక్రటరీ శ్రీధర్, నాయకులు వెంకటపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను చాటాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 5 : విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను చాటాలని పీఈటీ ఆవారి శ్రీనివాస్ సూచించారు. జయ్యారం ఉన్నత పాఠశాల విద్యా ర్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని ఉపాధ్యాయులు గురువారం అభినందించి మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు ఉపేందర్, మురళి, మధు, రామ్మోహ న్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో
## మెరుగైన వైద్య సేవలు

డోర్నకల్, అక్టోబర్ 5 : ప్రభుత్వ దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నా యని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. గురువారం డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం-2, బైపాస్ రోడ్డు తహసీల్దార్ కార్యాలయం వెనుక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం-3లకు వీరన్న, వైద్య సిబ్బందితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రభుత్వ దవాఖా నలను బలోపేతం చేసి, రోగులకు సకల సౌక ర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం) నుంచి రూ. 20 లక్షలు నిధులు వచ్చినట్లు తెలిపారు. వైద్యాధికారి సద్వి జ, కౌన్సిలర్ అశోక్, డాక్టర్ శివ, డీఈ విద్యాసా గర్, ఏఈ నరేశ్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మల్లారెడ్డి నుంచి డాక్టరేట్ ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న నాగయ్య

## నాగయ్యకు డాక్టరేట్

తొర్రూరు, అక్టోబర్ 5 : తెలంగాణ మలిదశ ఉద్యమకా రుడు, తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు నాగయ్య కేయూ తెలుగు విభాగంలో డాక్టరేట్ సాధించాడు. ఈ మేరకు గురువారం నాగయ్యకు డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి పీ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగయ్య తెలుగు లోని 'శిరంశెట్టి కాంతారావు రచనలు-సమగ్ర పరిశీలన' అనే అంశంపై పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సమ ర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ లభించింది.

## కొరిపెల్లి విద్యార్థికి గవర్నర్ అభినందన

పెద్దవంగర, అక్టోబర్ 5 : జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ పోటీలో రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు పొందిన మండలంలోని కొరి పెల్లి పాఠశాల విద్యార్థి ఎర్ర నానిని గురువారం గవర్నర్ తమిళిసై అభినం దించారు. హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్య వర్గ సమావేశంలో నానిని సన్మానించారు. విద్యార్థి ప్రదర్శించిన ఎగ్జిబిట్‌ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్‌లు సురేంద్ర మోహన్, అజయ్ మిశ్రా, భవానీశంకర్, మదన్‌మోహన్, రాష్ట్ర కార్యదర్శి కోటిరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వరప్రసాద్, రవిచందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

దంతాలపల్లి, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రామానుజపురం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రహరీ నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్ర మంలో సర్పంచ్ ధర్మరావు నాగయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీ

గార్ల, అక్టోబర్ 5 : మండల కేంద్రంలో బైరెడ్డి గుట్టలో వ్యవసాయ భూముల వద్ద ఏర్పాటు చేసిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాపర్ వైర్ చోరీ చేశారు. వాటి విలువ రూ. లక్ష ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు. దుండగులు విద్యుత్ సరఫ రాను నిలిపివేసి కాపర్ వైర్ చోరీ చేశారు. ఉన్నతాధికారులు దృష్టికి తీసు కెళ్లి, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ మహేందర్ తెలిపారు.

## 10 మందికి పోలీస్ ఉద్యోగాలు

కురవి, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని స్పోర్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన 10 మంది యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించి నట్లు కోచ్ సింధువర్మ తెలిపారు. ఏఆర్, టీఎస్ఎస్పీ విభాగాల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. ఇందులో నిఖిల్‌వర్మ పోలీసు సెలక్షన్స్‌లో 1600 మీటర్ల పరుగుపందెంలో 90 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచాడని పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన యువకులు, కోచ్ సింధూ వర్మను ఇనిస్టిట్యూట్ ఫౌండర్ కల్వల్ శ్రీనివాస్‌రావు, ఎస్సై నరేశ్, సర్పంచ్ పద్మ నర్సింహారావు, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, ఉప సర్పంచ్ భరత్, సురేం దర్, వెంకటయ్య, దామోదర్‌రెడ్డి అభినందించారు.

## ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం కానుక

నెల్లికుదురు, అక్టోబర్ 5 : ఆడపడుచులు బతుకమ్మ పండుగకు ఆనందంగా జరుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కానుకగా చీరలు అందిస్తుం దని డాక్టర్ సీతామహలక్ష్మి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జడ్పీ టీసీ, ఎంపీపీలతో కలిసి చీరలు, గృహలక్ష్మీ లబ్ధిదారులకు ఇంటి పత్రాలు, యువకులకు సీఎం క్రికెట్ కిట్లను గురువారం పంపిణీ చేశారు. జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, వీ శ్రీని వాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవేందర్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, ఉప్పలయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

గంగారం, అక్టోబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవా లని రెడ్కో రాష్ట్ర చైర్మన్ సతీష్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. గురువారం మండల పరిధిలోని కోమట్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడేనాగజ్యోతి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బాలకృష్ణ, నాయకుడు ఈసం సమ్మయ్య, సర్పంచ్‌లు సుగుణ, కాంతారావు తది తరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి